ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి

సత్తుపల్లిటౌన్, జూన్ 22: ఉపాధి హామీ పథకంలో కూలీలు పనులు చేసి నెలలు గడుస్తున్నా వారికి రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని, వెంటనే వారికి కూలీ డబ్బులు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని రామానగరంలో కూలీలకు డబ్బులు చెల్లించాలని ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు ముత్యాలు, మహేశ్వరి, మల్లయ్య, రాములమ్మ, సుజాత, లక్ష్మీప్రసాద్, సత్యం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

వైరా రూరల్, జూన్ 22: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లింగన్నపాలెంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మేడా శరాబంది, యనమద్ది రామకృష్ణ, షేక్ జానీ, బాణాల కృష్ణమాచారి, హరి వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికులకు బీమా

ఖమ్మం వ్యవసాయం, జూన్ 22: జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సంఘాల సభ్యులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (బీమా పథకం) వర్తింపజేయనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు మూడు రోజుల్లోగా దరఖాస్తులను తమ కార్యాలయంలో ఇవ్వవచ్చని పేర్కొన్నారు. ప్రమాదంలో చనిపోయిన మత్స్యకారు కుటుంబానికి ఈ పథకం కింద ప్రభుత్వం బీమా పరిహారంగా రూ.5 లక్షలు ఇస్తుందని వివరించారు. దరఖాస్తుదారులు దరఖాస్తు పత్రంతోపాటు తమది, నామినీది ఆధార్ కార్డులు, ప్రవేశ పుస్తకంలో పేరు నమోదయిన పేజీలు,నామినీ బ్యాంక్ పుస్తకం, గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు.

ఆర్కే ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మధిరరూరల్, జూన్ 22 : పట్టణంలోని ఆర్టీసీ ప్రాంగణంలో ప్రయాణికులకు రోజుకు 500 లీటర్లు చొప్పున 70 రోజులు పాటు మినరల్ వాటర్‌తో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆర్కే ఫౌండేషన్ వారిని డిపో మేనేజర్ శంకర్‌రావు, ఎంఆర్‌సి.రావు అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. మినరల్ వాటర్‌ను అందించి ప్రజల దాహార్తి తీర్చిన వారిని అదేవిధంగా వారికి సహకరించిన దాతలు బొల్లెద్దు సంధ్య, అరుణకుమారి, కోన కలెక్షన్స్ అధినేత కోన ఈశ్వర్, వాసవీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మల్లికార్జున్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దాతలకు డాక్టర్ దోర్నాల రామకృష్ణ, జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి సహకరించిన మధిర ఆర్‌టిసి డిపో మేనేజర్ శంకర్‌రావుని సన్మానించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు సకాలంలో పంపిణీ చేయాలి

ముదిగొండ, జూన్ 22 : కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు సకాలంలో పంపిణీ చేయాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అన్నారు. ముదిగొండలోని ఎంపీడీవో కార్యాలయంలో 27మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన కల్యాణలక్ష్మీ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఆర్ఐ వహీద తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ నిర్మాణానికి కమిటీ వేయండి

తహసీల్దార్‌ను ఆదేశించిన అదనపు కలెక్టర్

మామిళ్లగూడెం, జూన్ 22: కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తొలగించిన గంగమ్మ ఆలయాన్ని పునర్నిర్మించేందుకు కమిటీ వేయాలని నేలకొండపల్లి తహసీల్దారును అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు, నేలకొండపల్లి తహసీల్దార్, భూ నిర్వాసితులతో అదనపు కలెక్టర్ శనివారం నగరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం-కోదాడ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణలో భాగంగా నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద గంగమ్మ దేవాలయాన్ని తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు. సుమారు రూ.18 లక్షల నష్ట పరిహారాన్ని ఎవరికి చెల్లించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ప్రశ్నించారు. వెంటనే గ్రామసభ నిర్వహించి, కొత్తగా దేవాలయం నిర్మించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తహసీల్దారును ఆదేశించారు. గ్రామసభ ద్వారా ఏర్పడిన కమిటీకి నష్ట పరిహారం మొత్తాన్ని అప్పగించాలని, దేవాలయం నిర్మాణ బాధ్యతను పర్యవేక్షించాలని చెప్పారు. రోడ్డు నిర్మాణంతో ఇళ్లు కోల్పోయిన తమకు ఇచ్చిన పరిహారం చాలదని, మరికొంత పెంచాలని కోరుతూ కొందరు దరఖాస్తులు ఇచ్చారని చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాత, తుది నిర్ణయం కోసం కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు. టోల్‌గేట్ వద్ద రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్స్ నిర్మించాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రోడ్డు కొన్ని ప్రాంతాల్లో ఎత్తుగా, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉన్న కారణంగా తమ పంట భూములు పల్లంగా మారాయని కొందరు రైతులు ఫిర్యాదు చేశారు. పల్లంగా ఉన్న ప్రాంతంలో వరద నీటిని మళ్లించేందుకు డ్రైన్స్, రోడ్డు పైకి ఎక్కేందుకు ర్యాంపులు నిర్మించాలని వారు కోరారు. దీనికి ఎన్‌హెచ్ఏఐ అధికారులు అంగీకరించారు. ఎన్‌హెచ్ఏఐ రీజనల్ మేనేజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మెడికల్ క్యాంపు విజయవంతం

ఖమ్మం రూరల్, జూన్ 22 : నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు రూరల్ మండలం వెంకటయపాలెం ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో మంగళగూడెంలో శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు ద్వారా ప్రజలకు వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. వానకాలం సీజన్ ప్రారంభంకావడంతో ప్రజలకు పలు జాగ్రత్తలపై వివరించారు. అనంతరం ఖమ్మం వైద్యవిద్యార్థులు గ్రామంలో మొక్కలు నాటి హరితహారం-సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బీ. శ్రీదేవి, డాక్టర్ సృజన, డాక్టర్ దివ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం

కూసుమంచి, జూన్ 22 : జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో 10వ తరగతి చదివి ఐఐటీ ముంబాయి, ఎన్ ఐటీ మిజోరంలో సీట్లు సాధించిన బానోత్ నవ్య, వై ఉమేశ్ చంద్రలను శనివారం పాఠశాలలో, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె.రవికుమార్, హెచ్ఎం వీరస్వామి సన్మానించారు. గంగబండ తండాకు చెందిన నవ్య, చౌపల్లికి చెందిన ఉమేశ్ చంద్రలు వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యాలయాల్లో సీట్లు రావడంతో వారి తల్లిదండ్రులతో పాటూ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

భూ ఆక్రమణపై తహసీల్దార్‌కు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

తిరుమలాయపాలెం, జూన్ 22 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ సానుభూతిపరుడు నేలమర్రి వెంకటేశ్వర్ల భూమిని కాంగ్రెస్ చెందిన ఇద్దరు ఆక్రమించుకున్నట్లు బీఆర్ఎస్ నాయకులు శనివారం సాయంత్ర మండల తహసీల్దారు రామకృష్ణకు ఫిర్యాదు చేవారు. వెంకటేశ్వర్లుకు వారసత్వంగా వచ్చిన 133/5 సర్వేనెంబర్లోని 20 కుంటల భూమిని కాంగ్రెస్‌కు చెందిన పూజ రాజు, పూజ రవిలు ఆక్రమించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సర్వే జరిపి ఆక్రమణలను తొలిగించి వెంకటేశ్వర్లుకు తన భూమిని అప్పగించాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గొలుసు ఉపేందర్, ఉప్పలయ్య, చిరంజీవి, సీపీఎం నాయకులు ఎర్ర ఉప్పలయ్య పాల్గొన్నారు.

హామీలన్నీ అమలుచేస్తాం : మంత్రి పొంగులేటి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం, జూన్ 22 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసి తీరుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని బచ్చోడులో శనివారం సాయంత్రం 40మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని హస్నాబాద్, సుబ్లేడు, మేడిదపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మాట్లాడారు. నియోజకవర్గంలో దశలవారీగా వచ్చే మూడేళ్లలో పెద్ద కొడుకుగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాదేనని హామీయిచ్చారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజలు పెద్దసంఖ్యలో వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి, అరివిందరెడ్డి, హరితారెడ్డి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ పతకాలకు ఎంపిక

మామిళ్లగూడెం, జూన్ 22: పోలీస్ పతకాల ఎంపిక జాబితాను రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యాదర్శి డాక్టర్ జితేందర్ శనివారం విడుదల చేశారు. వివిధ స్థాయిల్లో విధుల్లో భాగంగా ప్రతిభ, ధైర్య సాహసాలను ప్రదర్శించిన వారికి ఈ పతకాలను హోం శాఖ ప్రతి ఏటా ప్రకటిస్తుంది. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఈ పతకాలకు ఐటీ కోర్ వింగ్ ఎస్ఐ పి.సత్యనారాయణ, సీసీఆర్‌బీ ఏసీపీ యు.సాంబరాజు, ఏఎస్ఐలు ఎన్.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, ఎస్‌డీ సలీమాబేగం, ఏఆర్ ఏఎస్ఐలు పి.కృష్ణయ్య, ఎస్‌కే యాకూబ్ పాషా, బి.హరిబాబు, వెంకటసుబ్బారావు, జి.సూర్యారావు, ఎ.గోపి, ఎండీ ఖాజా మియా, మోహనరావు, హనుమ, కె.శ్రీనివాసరావు, ఇంటిలిజెన్స్ ఇన్‌స్పెక్టర్లు వై.వెంకటప్రసాద్, నర్సింహారావు, టెక్నికల్ వింగ్ ఏఎస్ఐ పి.లక్ష్మణచారి ఉన్నారు.

చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

మామిళ్లగూడెం, జూన్ 22: నగరంలో శుక్రవారం ఒకే రోజు మూడు దుకాణాల్లో చోరీలు జరిగాయి. ఈ కేసుల్లో నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఖమ్మం వన్ టౌన్ సీఐ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాలు.. సూర్యాపేట జిల్లా చింతలపల్లి మండలం ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన గుగులోత్ నాగరాజు, ఈ నెల 21వ తేదీ రాత్రి వేళ నగరంలోని మోహన్ సాయి మోటర్స్, విజయ సాయి మోటర్స్, ఏషియన్ పెయింట్స్ దుకాణాలో చోరీ చేశాడు. ఈ మూడు దుకాణాల యజమానుల ఫిర్యాదుతో కేసులు నమోదయ్యాయి. పాత బస్టాండ్ సమీపంలో నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి, కోర్టు ఆదేశంతో రిమాండుకు తరలించారు.

త్రివేణి పాఠశాల ఆవిర్భావ వేడుక

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 22: నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం ఆవిర్భావ వేడుక జరిగింది. త్రివేణి-కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకను ప్రారంభించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీగా ఇబ్రహీం

తిరుమలాయపాలెం, జూన్ 22 : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా మండలంలోని జింకలగూడెనికి చెందిన షేక్ ఇబ్రహీం ఎన్నికయ్యారు.

మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బీజేపీ

తిరుమలాయపాలెం, జూన్ 22 : దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని సీపీఎం జిల్లా నాయకుడు షేక్ బషీరుద్దీన్ తెలిపారు. తిరుమలాయపాలెంలో జరుగుతున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీను, కొలిచలం స్వామి, తుళ్లూరి నాగేశ్వరావు, పద్మనాభుల సుధాకర్, సుశీల పాల్గొన్నారు.

మంచి విద్య అందించే బాధ్యత ఉపాధ్యాయులదే

కూసుమంచి, జూన్ 22 : ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవికుమార్ అన్నారు. కూసుమంచిలో కేజీబీవీ, జక్కేపల్లి, కూసుమంచి జిల్లా పరిషత్ పాఠశాలలను ఆయన పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రార్థన సమాయానికి పాఠశాలకు రావడం, బోధన విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచానా వేయాలన్నారు. విద్యార్థుల హాజరు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో భూలక్ష్మీ, హెచ్ఎం రాయల వీరస్వామి, ఎస్‌వో అజిత పోటు వీరస్వామి పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన

వైరాటౌన్, జూన్ 22: వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలో తమ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని స్థానికులు డిమాండ్ చేశారు. గ్రామకంఠం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డైరీలు వితరణ

సత్తుపల్లి, జూన్ 22: కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంతోటి సునిత, గంతోటి వెంకటేశ్వర్లు శనివారం విద్యార్థులకు రూ.10 వేలు విలువ గల డైరీలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు మధుసూదన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కర్నాటికి అండగా నిలుస్తా : పువ్వాడ

రఘునాథపాలెం, జూన్ 22: పోలీసులు అక్రమ కేసుతో అరెస్ట్ చేసిన 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణను నగరంలోని ఇంటి వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను శనివారం పరామర్శించారు. అక్రమ అరెస్టు కారణాలను తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, కూరాకుల వలరాజు, బచ్చు విజయ్ కుమార్, బిక్కసాని జశ్వంత్, చిన్ని, నవీన్, గిరి, షకీనా, అప్పారావు, ఉస్మాన్, సాయి పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ !

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ నాయకుల ఆరోపణ

ఖమ్మం రూరల్, జూన్ 22 : మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్డులోని సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ నాయకులు తుడుం ప్రవీణ్, ఇటికాల రామకృష్ణ, మస్తాన్ ఆరోపించారు. శనివారం వారు కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం కళాశాలలో నిత్యావసర సరుకుల నాణ్యత, మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై అస్వస్థకు లోనైతే కనీసం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తల్లితండ్రులను పిలిపించి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. కళాశాల ప్రారంభమై దాదాపుగా 20రోజులు గడుస్తున్నా నేటి వరకు ఒక్క క్లాస్ కూడా బోధించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు వైపల్యం చెందారన్నారు. ప్రిన్సిపాల్‌కు కళాశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో కూడా తెలవకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శివ నాయక్, రాకేశ్, వినోద్, మనోజ్, భాను, సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

భూతగాదా నేపథ్యంలో దాడి

ఒకరి పరిస్థితి విషమం.. మరొకరికి తీవ్ర గాయాలు

కొణిజర్ల, జూన్ 22: భూతగాదా విషయమై ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకోగా ఇద్దరికి గాయాలైన ఘటన శుక్రవారం రాత్రి కొణిజర్ల మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన బొల్లెపోగు వెంకటి తన పొలానికి కంకణాల చిన్న శ్రీను అనే రైతు పొలం నుంచి వెళ్తుండగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. శుక్రవారం రాత్రి కంకణాల చిన్న శ్రీను కొడుకు గ్రామానికి చెందిన మేడికొండలు ఇంటి వద్ద ఘర్షణ విషయాన్ని చర్చిస్తుండగా బొల్లిపోగు వెంకటి, కుమారుడు వంశీతో కలిసి వచ్చి చిన్నశ్రీను అతని కొడుకు అనినాష్‌పై ఇనుపరాడ్లతో దాడి చేశారు. తీవ్ర గాయాలైన చిన్న శ్రీను, అవినాష్‌ను గ్రామస్తులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సీఐ సాగర్, ఎస్సై శంకర్రావు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులను విచారించి కేసు నమోదు చేశారు.

గాయపడిన శ్రీను

వివరాలు వెల్లడిస్తున్నన సీఐ,ఎస్సైలు

భూవివాదం కారణంగానే సక్రియ ఆత్మహత్య

కొణిజర్ల, జూన్ 22: మండలంలోని మోకాలకుంట గ్రామంలో గురువారం జరిగిన ఆత్మహత్య భూవివాదం కారణంగానే జరిగిందని సీఐ సాగర్, ఎస్సై శంకర్రావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం వాకె విలేకరులకు వెల్లడించారు. భూక్యా సక్రియకు 30 కుంటల భూమి ఉంది. భూమి సరిహద్దులో వేమూరి సత్యనారాయణకు చెందిన 13 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అట్టి భూమిని బానోత్ కృష్ణ సాగు చేస్తున్నాడు. సక్రియ సర్వేయర్ ద్వారా హద్దులు ఏర్పరుచుకొని జేసీబీతో చదును చేసేందుకు వెళ్తుండగా తమ పొలం గుండా వెళ్లడానికి వీలు లేదని బానోత్ కృష్ణతో పాటు పలువురు ఇబ్బందులకు గురి చేశారు. దీంతో మనస్థాపానికి గురైన సక్రియ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బానోత్ కృష్ణ, బానోత్ బుజ్జీ, వేమూరి అజయ్, చింతల మల్లయ్య, బానోత్ మదన్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సత్యనారాయణ మృతికి నివాళి

వైరారూరల్, జూన్ 22: వైరా మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన తోటకూర సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నివాళి అర్పించారు. శీలం వెంకటనర్సిరెడ్డి, పుచ్చకాయల వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, చింతనిప్పు మాధవరావు, తోటకూర జగ్గయ్య, దూళిపాళ్ళ కిశోర్, చంగాల పరశురామ్, వన్నవరపు కొండలు, తేళ్లూరి వీరయ్య పాల్గొన్నారు.

ఆంజనేయులు, నర్సమ్మ మృతికి నివాళి

వైరాటౌన్, జూన్ 22: వైరా పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన పల్లపు ఆంజనేయులు, నర్సమ్మ దంపతుల పార్థివదేహాలను వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు సందర్శించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాయల పుల్లయ్య, నల్లమోతు లక్ష్మయ్య, కొనకంచి మోషే తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి..

పల్లపు ఆంజనేయులు, నర్సమ్మ దంపతుల మృతికి కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బత్తుల గీత శ్రీను, సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, పుచ్చకాయల వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, బండారు తిరుపతిరావు, బండారు నాగరాజు, దరావత్ శంకర్‌నాయక్, అప్పం సురేష్ తదితరులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

నివాళులర్పిస్తున్న కోసూరి శ్రీనివాసరావు

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మహమ్మద్ బీ పాషా**, S/o : **మదార్ సాహెబ్**, W/o : **అహ్మదుల్లా**, **వయస్సు : 34** సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1089, రామన్నపేట కాలనీ, మల్లెమడుగు, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, లోగా ఖమ్మం జిల్లా ఖమ్మం అర్బన్ మండలం దానవాయిగూడెం గ్రామ పంచాయితీ దానవాయిగూడెం గ్రామకంఠం పరిధిలో గల (ప్రస్తుత ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో కలదు) రామన్నపేట కాలనీ నందు నిర్మించిన R.C.C. Roof House & A.C. Sheet Roof House భాళీ స్థల యుక్తముగా గల ఇ.నెం. 12-1-300/620/A/1 పార్ట్, విస్తీర్ణం. 84.33 చ॥గ॥లు = 70.51 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము : R.C.C. Roof House : 261.25 Sq.Feets, A.C. Sheet Roof House : 114.00 Sq.Feets & R.C.C. Roof Toilet : 27.50 Sq.Feets నందు గల విద్యుత్ ఫిట్టింగ్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 12815/2023**, గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : Municipal Corporation Road, **పడమర** : House of S.Sravani, **ఉత్తరం** : House of Donor Part, **దక్షిణం** : Municipal Corporation Road.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ వీరన్న**, S/o : **భాస్‌సింగ్**, **వయస్సు : 53** సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 1-7, గోల్‌తండ గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా ఆశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం రెవిన్యూ మండలము, పాతర్లపాడు రెవిన్యూ గోల్‌తండ గ్రామ పంచాయితీ పరిధిలోని, గోల్‌తండ గ్రామము నందు గల R.C.C. Roof గృహము, ఖాళీ స్థలయుక్తముగా గ్రామకంఠం పరిధిలో గల గ్రామ పంచాయితీ ఇ.నెం. 1-7 (Assessment No.7)నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణము : 490-55 చ॥గ॥లు = 410-16 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము : R.C.C. Roof House (inc Toilet) : 1005-00 Sq.Fts., మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం.